క్లుప్తంగా

రెవెన్యూ సదస్సు పరిశీలన

తరిగొప్పుల: అంకుషాపూర్ గ్రామంలో కొన సాగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సును ఆర్డీఓ గోపిరాం శుక్రవారం పరిశీలించారు. రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలోని చౌక ధరల దుకాణాన్ని తనిఖీ చేశారు. ఆయన వెంట తహసీల్దార్ మొగుళ్ల మహిపాల్‌రెడ్డి, డీటీ మందాడపు రామారావు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న తహసీల్దార్ అండాళ్

దేవరుప్పుల: క్షేత్రస్థాయిలో నెలకొన్న భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ నిర్దేశిత నియమావళి మేరకు పాటుపడుతామని తహసీల్దార్ ఆడెపు అండాళ్ అన్నారు. శుక్రవారం నీర్మాలలో భూభారతి రెవెన్యూ సదస్సులో 43 దరఖాస్తులను స్వీకరించి రసీదులు అందజేశారు. నాయబ్ తహసీల్దార్ విజయ్, ఆర్ఐ రాజు, సర్వేయర్ అరుణ, సిబ్బంది మనోజ్, వెంకటేష్, రాజు పాల్గొన్నారు.

అవగాహన

పాలకుర్తి టౌన్: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై తాపీమేస్త్రీలకు అవగాన కల్పించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో తాపీమేస్త్రీలకు అవగాహన నిర్వంచిన అనంతరం రైతు వేదిక సమీపంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇంటిని మేస్త్రీలతో కలిసి అధికారులు సందర్శించి పరిశీలించారు. ఆయన వెంట డీఈ చంద్రశేఖర్, ఏఈ రోహిత్, జీపీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎన్నిక



జువారి రమేశ్

జఫర్‌గఢ్: మండలంలోని మగ్దుంతండా గ్రామ శివారు అవుసలితండాకు చెందిన జువారి రమేశ్ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా మరో సారి ఎన్నికయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి మరో సారి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేస్తానన్నారు.

వైద్యశిబిరం



బీపీ చెక్ చేస్తున్న డాక్టర్

తరిగొప్పుల: మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హస్పిటల్ సూరారం సహకారంతో తాజా మాజీ సర్పంచ్ దామెర ప్రభుదాస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలకేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 450 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి,డాక్టర్ ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం



శృతి

దేవరుప్పుల: ఓ వివాహిత తల్లిగారి ఇంట్లో కూతురిని విడిచిపెట్టిన అదృశ్యమైన సంఘటనపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై ఊర సృజన్‌కుమార్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. కడవెండికి చెందిన దొంటిక కొమురయ్య కూతురు శృతిని యాదాద్రి భువనగిరి జిల్లా రాయపల్లికి చెందిన ఆది పరమేష్‌కు ఇచ్చి వివాహం చేశారు. వీరికి కూతురు జన్మించింది. మూడు రోజుల కిందట తల్లిగారు ఊరు కడవెండికి వచ్చింది. శుక్రవారం తెల్లవారు జామున కూతురును విడిచిపెట్టి ఇంటి నుంచి వెళ్లిపోయింది. కూతురు ఫోన్‌కు యత్నించినా స్విచ్‌ఆఫ్ రావడంతో తండ్రి కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో కారోబార్‌కు గాయాలు

రఘునాథపల్లి: విద్యుదాఘాతంతో కారోబార్ గాయాలపాలైన సంఘటన దాసన్నగూడెంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. దాసన్నగూడెం గ్రామానికి చెందిన జేరిపోతుల షారోన్ కారోబార్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గ్రామంలోని తాగునీటి బోరు మరమ్మతుల నిమిత్తం మోటార్‌ను పైకి తీస్తున్నారు. మోటర్ పైపులు పైకి తీస్తుండగా పొరపాటున పైన ఉన్న సింగిల్ ఫేజ్ మెయిన్ లైన్ తీగకు తాగింది. దీంతో షారోన్ విద్యుత్ షాక్‌కు గురై గాయపడ్డాడు. స్థానికులు వెంటనే జనగామ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ముగిసిన యాసంగి ధాన్యం కొనుగోళ్లు

● 1,97,929.60 క్వింటాళ్ల ధాన్యం సేకరణ

రఘునాథపల్లి: మండలంలో యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లు శుక్రవారం నాటికి ముగిశాయి. డీఆర్‌డీఏ, నవభారతి మండల సమాఖ్య, గ్రామైఖ్య సంఘాలు సంయుక్తంగా 22 కేంద్రాల ద్వారా కొనుగోళ్లు విజయవంతంగా పూర్తి చేశారు. గతంలో ఎప్పుడు లేని విధంగా 3,884 మంది రైతుల నుంచి 1,97,929.60 క్వింటాళ్లను కొనుగోలు చేసి రూ.45 కోట్ల 91 లక్షలు జాప్యం చేయకుండా రైతుల ఖాతాలో జమ చేశారు. అదే విదంగా 70 మంది రైతుల నుంచి 2,631.20 క్వింటాళ్ల సన్న ధాన్యం సేకరించి వారికి క్వింటాల్‌కు రూ.500 అందించేందుకు రూ 13,15,600 జమ చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. కొనుగోళ్లలో 358 మంది హమాలీలుగా పని చేసి రూ. 89 లక్షలు లబ్ధి పొందినట్లు అధికారుల తెలిపారు. గ్రామైఖ్య సంఘాల ద్వారా 125 మంది మహిళలు నిర్వాహకులుగా పని చేసి అధికారుల మన్ననలు పొందారు. కొనుగోలు కేంద్రాల్లో 110 మంది మహిళలు ధాన్యం బస్తాల్లో నింపి ఉపాధి పొందినట్లు అధికారుల చెప్పారు. అదే విధంగా మండలంలోని నిడిగొండ, కంచనపల్లి పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయి.



ధాన్యం కొనుగోళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా (ఫైల్)



ఇబ్రహీంపూర్‌లో కొనుగోళ్లు పూర్తి చేసిన ఐకేపీ నిర్వాహకులు (ఫైల్)

రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు



మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో రికార్డు స్థాయిలో 3,884 మంది రైతుల నుంచి 1,97,929.60 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి రూ 45.91 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశాం. 70 మంది రైతుల నుంచి 2,631.20 క్వింటాళ్ల సన్న ధాన్యం సేకరించి రూ 13.15 లక్షల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదానలు పంపాం. ధాన్యం కొనుగోళ్ల విజయానికి సహకరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్, అదనపు కలెక్టర్, సెర్ప్ టీమ్, తహసీల్దార్, సివిల్ సప్లయ్ డీటీలకు కృతజ్ఞతలు తెలిపారు.

\- సారయ్య, ఏపీఎం, రఘునాథపల్లి

పంట రుణాలు మంజూరు చేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్/దేవరుప్పుల: ప్రస్తుతం వానాకాలం సీజన్ ఆరంభమైన సందర్భంగా రైతులకు వెంటనే పంటరుణాలను మంజూరు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. రైతులకు పంటరుణాలను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ స్టేషన్‌ఘన్‌పూర్ ఎస్‌బీఐ ఎదుట శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. మండల నాయకులు కుమారస్వామి, భిక్షపతి, యాకయ్య, గణేష్, మొగిళి, శ్రీను పాల్గొన్నారు. అలాగే దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్‌కు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రెండు లక్షల పంట రుణాలు అందజేయాలని వినతిపత్రం అందజేశారు. ఆయా కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి పయ్యావుల భిక్షపతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

త్వరగా ఇళ్లు నిర్మించుకోవాలి

● ఎంపీఓ వెంకటేశ్వర్లు

రఘునాథపల్లి: లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లను త్వరగా నిర్మించుకోవాలని ఎంపీఓ వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం ఇబ్రహీంపూర్‌లో పలువురు లబ్ధిదారులతో కలిసి ఇళ్ల నిర్మాణ పనులు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటికి ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తుందన్నారు. ఇంటి నిర్మాణం ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మిస్తే లబ్ధిదారులకు ఎలాంటి అప్పులు లేకుండా ఇంటి నిర్మాణం పూర్తవుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్సింహ, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు పోకల శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు చింత నరేష్, ఎండీ యాకుబ్, గ్యాదరి అనిత, మేడిపల్లి నరేష్, బాషపల్లి రాములు, శ్రీధర్, అనిల్, హరీష్ పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎంపీఓ వెంకటేశ్వర్లు

కేంద్ర నిధులతోనే పథకాల అమలు



మాట్లాడుతున్న రమేశ్



సమావేశంలో పాల్గొన్న నాయకులు

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు రమేశ్

తరిగొప్పుల/నర్మెట: కేంద్ర ప్రభుత్వ విడుదల చేసిన 14,15 ఫైనాన్స్ ఆర్థిక నిధులతోనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలుజరుగుతున్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సొడ రమేశ్ అన్నారు. నరేంద్రమోదీ 11 సంవత్సరాల సంకల్పం, సాకారం సుపరిపాలనలో భాగంగా తరిగొప్పుల, నర్మెట మండల కేంద్రాల్లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రమేశ్ మాట్లాడారు. ఆయా సమావేశాల్లో పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్, ధరావత్‌రాజు, మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రాంబ్రహ్మాచారి, నవీన్ రెడ్డి, బెరగోని ఆంజనేయులు, కొన్నె రాజు, నాయకులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: కేంద్ర నిధులతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్న విషయాన్ని ప్రతి ఒక్కరికి తెలియజేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు శశిధర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మండల అధ్యక్షుడు బంగారు మహేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా పహల్గాం సంఘటనలో మృతి చెందిన టూరిస్టులకు నివాళులర్పించారు. మండల ఉపాధ్యక్షుడు రాపెల్లి చక్రపాణి, ప్రధాన కార్యదర్శి గద్ద రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధే ధ్యేయం

కొడకండ్ల: పీఎం నరేంద్రమోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో నిరుపేదలు ఆర్థికాభివృద్ధి సాధించడమే కాకుండా, దేశం ఆర్థికంగా ప్రపంచంలో నాలుగో స్థానానికి చేరుకుదని బీజేపీ జిల్లా కార్యదర్శి మోడపల్లి సోమన్న అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఉపేందర్ అధ్యక్షతన జరిగిన పార్టీ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో శ్రీనివాస్, ఉపేందర్, పరమేష్, అజయ్, ఉమేష్, కమలాకర్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వం

జఫర్‌గఢ్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు సోమిడి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఎండీ వలిపాష, తౌటి సురేష్‌గౌడ్, మెరుగు రామరాజుగౌడ్, గోదారి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలి

పాలకుర్తి టౌన్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పుసాల శ్రీమాన్ అన్నారు. మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాలులో నిర్వహించిన పార్టీ మండల స్థాయి సమావేశంలో శ్రీమాన్ మాట్లాడారు. మండల అధ్యక్షుడు మారం రవి, దుంపల సంపత్,నిరంజన్‌రెడ్డి, వేల్పుల దేవరాజ్, కొడిఆల యాదగిరి, రాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

సాక్షి నెట్‌వర్క్: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని జనగామ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు అన్నారు. పలు గ్రామాల్లో బడిబాట ర్యాలీలు, బడిబాట గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమిషనర్, ఎంఈఓలు, హెచ్‌ఎంలు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ర్యాలీలో కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలకు ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సౌకర్యాలను వివరించారు. ఆయా కార్యక్రమాల్లో మార్కెట్‌కమిటీ చైర్మన్, ఎంపీడీఓలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



జనగామ రూరల్: బడిబాటలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులు



కొడకండ్లలో..



మాట్లాడుతున్న హెచ్‌ఎం కర్ణాకర్



నర్మెట: బడిబాటలో ఎంఈఓ ఐలయ్య తదితరులు

'ఇందిరమ్మ ఇళ్లపై విమర్శలు సరికాదు'



మాట్లాడుతున్న శిరీష్‌రెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల విషయమై మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, బీఆర్‌ఎస్ నాయకులు విమర్శలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో పదేళ్ల అధికారంలో ఉన్న రాజయ్య ఏ ఒక్క నిరుపేదకు డబుల్‌బెడ్రూం ఇల్లు అందించలేదన్నారు. అర్హులైన పేదలకు ఇళ్లు అందించే లక్ష్యంగా ఎమ్మెల్యే కడియం పనిచేస్తున్నారన్నారు. బీఆర్‌ఎస్ నేతలుగాని, రాజయ్య గాని మరోసారి కడియంపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నాగరబోయిన శ్రీరాములు, పోగుల సారంగపాణి, చింత ఎల్లయ్య, గద్దమీది సురేష్, సింగపురం వెంకటయ్య, మంద రాజు, నీల శ్రీధర్, సింగపురం బాబు, ప్రభాకర్, యాకుబ్‌పాషా పాల్గొన్నారు.

కోర్టు ఆదేశించినా అమలు చేయడంలేదు

● సీఐ, ఎస్సైపై కోర్టును ఆశ్రయిస్తా
● రైతు నాయిని ఎల్లారెడ్డి

పాలకుర్తి టౌన్: తన భూమిని కాపాడుకునేందుకు పోలీస్ ప్రొటెక్షన్ ఇవ్వాలని కోర్టు ఆర్డర్ జారీ చేసినప్పటికీ పోలీసులు స్పందించడం లేదని మండలంలోని శాతాపురం గ్రామానికి చెందిన నాయిని ఎల్లారెడ్డి ఆరోపించారు. శుక్రవారం పాలకుర్తి పోలీస్‌సేష్టన్‌లో రైతు ఎల్లారెడ్డి కోర్టు ఆర్డర్‌తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు ఎల్లారెడ్డి మాట్లాడుతూ శాతాపురంలో తన భూమిని వేరే వ్యక్తులు సాగుచేసుకుంటున్నారని తెలిపారు. 2019లో కోర్టులో దావా వేస్తే 2025 ఏప్రిల్ నెలలో కోర్టు ఆర్డర్ వచ్చిందని చెప్పారు. తన భూమి వద్దకు వెళ్లేందుకు పోలీసు ప్రొటక్షన్ కల్పించాలని కోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై దూలం పవన్‌కుమార్‌లు స్పందించడం లేదని తెలిపారు. 15రోజులుగా పోలీస్‌స్టేషన్ చూట్టు తిప్పుకుంటున్నారని కోర్టు ఆర్డర్ అమలు చేయడం లేదని ఆరోపించారు. తన సమస్యను పరిష్కరించాలని సీఐ, ఎస్సైలను సీపీ, జనగామ డీసీపీ ఆదేశించినా పట్టించుకోవడం లేదన్నారు. సీఐ, ఎస్సైపై చర్య తీసుకోవాలిన కోర్టును ఆశ్రయిస్తానని తెలిపారు. ఈ విషయంపై ఎస్సై దూలం పవన్‌కుమార్‌ను వివరణ కోరగా కోర్టు ఆర్డర్ వచ్చింది వాస్తవమేని అట్టి భూమిని వేరే వ్యక్తులు సాగు చేసుకుంటున్నారని, సమస్య పరిష్కారం కోసం తహసీల్దార్, ఏపీపీని పూర్తి సమాచారం కోరామని తెలిపారు. సమచారం అందిన తర్వాతే కోర్టు ఆర్డర్ ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



కోర్టు ఆర్డర్‌ను చూపిస్తున్న ఎల్లారెడ్డి

ముగిసిన వేసవి క్రీడా శిబిరాలు



సన్మానం పొందిన క్రీడాకారులతో హెచ్‌ఎం, పీఈటీ

పాలకుర్తి టౌన్: జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో గూడూరు, చెన్నూరులో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నెలరోజుల పాటు నిర్వహించిన వేసవి ఉచిత వాలీబాల్, సాఫ్ట్‌బాల్ శిక్షణ శిబిరాలు శుక్రవారం ముగిశాయి. శిక్షణ పొందిన క్రీడాకారులను చెన్నూరు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పుస్కూరి రమేశ్ శాలువలతో సన్మానించారు. హెచ్‌ఎంలు శైలజ, అమ్మ ఆదర్శ చైర్మన్ యాకలక్ష్మి, పీడీ యాదగిరి, పీఈటీ సందీప్, ఉపాధ్యయులు చంద్రమోహన్, దయాకర్, క్రీడారులు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం'

జఫర్‌గఢ్: ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలపై కమిటీల పేరుతో కాలయాపన చేయడం సరికాదన్నారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు వెంటనే కల్పించాలన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ఐక్య ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.

పాఠశాల అభివృద్ధికి కృషి



శ్రీకాంత్‌రెడ్డిని సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ తదితరులు

బచ్చన్నపేట: ఆలింపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎస్‌ఆర్‌ఐ వంగాల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలకు వాటర్‌ఫిల్టర్, ఫ్యాన్లు ఇచ్చానని తెలిపారు. పాఠశాలలో మరిన్ని వసతుల కల్పనకు పాటుపడతానని చెప్పారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో పలువురు సన్మానించారు. మాజీ సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మసూద్, కార్యదర్శి రేవతి, కారోబార్ మురళి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అధికారులు సమాచారం ఇవ్వాలి

బచ్చన్నపేట: మండల కేంద్రంలో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ద్వారా జరిగిన విత్తనాల పంపిణీలో అవకతవకలపై వ్యవసాయ అధికారులు సమాచారం ఇవ్వడం లేదని, రోజువారి సమాచారం ఇవ్వాలని తొర్రూర్ ట్రెయినీ ఎస్సై రవికిరణ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఏఈఓలతో సమావేశం నిర్వహించి వివరాలు తెలుసుకున్నారు. మూడు రోజుల క్రితం బచ్చన్నపేట ఏఓ విద్యాకర్ రెడ్డి, తరిగొప్పుల ఏఓ మనోహిత్ విక్రమరావులకు ఇవ్వాల్సిన షోకాజ్ నోటీసులను ఎస్సై ఎస్‌కే అబ్దుల్ హమీద్‌కు అందించామన్నారు. అలాగే విత్తనాల అక్రమ రవాణాపై పాలకుర్తి ఏడీఏ పరశురాంనాయక్ బృందం ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. సమావేశంలో ఏఈఓలు, టాస్క్‌ఫోర్స్ బృందం అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

జఫర్‌గఢ్: తమ్మడపల్లి (జి) గ్రామానికి చెందిన ఉప్పునూతల మానస ఇటీవల మృతి చెందింది. కాగా బాధిత కుటుంబానికి సీపీఎం నుంచి రూ. 11,200 సాయం శుక్రవారం నాయకులు అందజేశారు. పార్టీ మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, వడ్లకొండ సుధాకర్, నాయకులు చిలువేరు మల్లేష్, వేల్పుల పెద్ద రాములు, నక్క యాకయ్య, రాపర్తి రజిత, వడ్లకొండ రాజు, పులిగిల్ల నాగరాజు, వేల్పుల రమేష్, రాపర్తి లక్ష్మి, ఎల్లమ్మ, సోమయ్య ఉన్నారు.

ఎన్‌ఎంఎంఎస్‌కు విద్యార్థుల ఎంపిక

చిల్పూరు: పల్లగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు హెచ్‌ఎం పెనుమాటి వెంకటేశ్వర్లు తెలిపారు. పాఠశాల ఆవరణలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ 4 నెలల పాటు వీరికి సహ ఉపాధ్యాయులతో ప్రత్యేక శిక్షణ ఇప్పించడంతో జిల్లాలోనే మొదటి సారిగా ఒకే పాఠశాల నుంచి 8 మంది విద్యార్థులు ఎంపిక కావడం హర్షణీయమన్నారు. అందుకు ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు. ఎంపికైన అశ్విత, నిహారిక, లాస్య, చిత్ర, వైశాలి, కార్తీక్, సుశాంత్ లను ఎంఈవో దాసరి గోవర్దన్, చిల్పూరు ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు తదితరులు అభినందించారు.

పాలకుర్తి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల..

పాలకుర్తి టౌన్: నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) 2025 సంవత్సరానికి మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు భానోత్ సంధ్య, లావుడ్యా బేబీ, గుగులోత్ జగన్, మండలంలోని ఈరవెన్ను ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు గాదిరి చరణ్, దామెర గీతిక, కాసోజు ప్రశాంతి, కూస స్వాతిక ఎంపికైనట్లు ఎంపికనట్లు అయా పాఠశాలల హెచ్‌ఎంలు శోభారాణి,నరేందర్ తెలిపారు. స్కాలర్‌నకు ఎంపికైన విద్యార్థులను ఏఏపీసీ చైర్ పర్సన్ చిట్యాల దీపిక, ఉపాధ్యాయులు అభినందించారు.

పరామర్శ



లక్ష్మీకాంత్‌రావును పరామర్శిస్తున్న యశస్వినిరెడ్డి

పాలకుర్తి టౌన్: శారీరక అస్వస్థతతో హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్‌రావును పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. లక్ష్మీకాంతరావు త్వరగా కొలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

పండుతాళ్ల కల్లు పండుగ



పండుతాళ్ల కల్లు పండుగలో గ్రామస్తులు

స్టేషన్‌ఘన్‌పూర్: ఇప్పగూడెం గ్రామంలో పండుతాళ్ల కల్లు పండుగను శుక్రవారం గీత కార్మికులు నిర్వహించారు. గ్రామానికి చెందిన జూలురు వెంకటేశ్వర్లు, మహేష్ ఆధ్వర్యాన ముందుగా తాటివనం ఎల్లమ్మ తల్లికి, కంఠ మహేశ్వరునికి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ఆసాములకు కల్లు వంచి గౌడకులస్తులు ఆనందాన్ని పంచుకున్నారు. గ్రామంలో ప్రతీ ఏడాది ఆనవాయితీ ప్రకారం ఈ వేడుక నిర్వహిస్తామని, రాజుగౌడ్, ఎం.నరేష్‌గౌడ్, భాస్కర్‌గౌడ్ తదితరులు పేర్కొన్నారు.